పత్రికాప్రకటన కాకినాడ, ఆగస్టు 24, 2018.

జిల్లా నుండి కేరళ వరద బాధితులకు 144 టన్నుల బియ్యం

జెండా ఊపి పంపిన జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా.

కేరళ రాష్ట్రంలో వరద బాధితుల కోసం ది రైస్ ఎక్స్ పోర్టర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో 144 టన్నుల బియ్యం రవాణా చేసే వాహనాలకు జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా శుక్రవారం నాడు జెండా ఊపి పంపించారు. కాకినాడ డైరీఫారమ్ సెంటర్ శుక్రవారంనాడు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కలక్టర్ కార్తికేయ మిశ్రా మాట్లాడుతూ కేరళలోని వరద బాధితులకు సహాయం చేయాలన్న సంకల్పంతో బియ్యం, దుప్పట్లు మరియు దుస్తులు అందజేస్తున్న రైస్ ఎక్స్పోర్టర్స్ అసోషియేషన్ సభ్యులను అభినందించారు. తూర్పుగోదావరి జిల్లా ప్రజలకు ఇతరులకు సహాయం చేయడంలో ముందుకు వచ్చే మంచి సంస్కృతి వుందని, అవసరాలలో వున్నవారిని ఆదుకోవడం అందరి ధర్మం అన్నారు. కేరళలో వరదలు సంభవించిన తరువాత తనబ్యాచ్ కు చెందిన అక్కడ అధికారులు సహాయంకోసం తనను కోరారని, వారి అభ్యర్థన మేరకు ఓఎన్జిసి సహకారంతో ఒకటి హెలికాప్టర్ ను అవసరమైన మందులతో సహా కాకినాడ నుంచి పంపించడం జరిగిందని, అదే విధంగా బొంబాయి నుండి మరో రెండు హెలికాప్టర్ను ఓఎన్ జిసి అధికారులు కేరళ పంపారన్నారు. తరువాత బియ్యం కూడా కావాలని తన బ్యాచ్మెట్స్ కోరారని, ఈ విధంగా రైస్ ఎక్స్పోర్టర్స్ అసోషియేషన్స్ బియ్యం పంపించడానికి ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. జిల్లాలో ఇప్పటికే ఏడు లారీల లోడు బియ్యాన్ని రాష్ట్రప్రభుత్వం ద్వారా కేరళ వరద బాధితులకు పంపడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆద్యాత్మిక తత్త్వవేత్త చాగంటి కోటేశ్వరావు మాట్లాడుతూ కష్టాలలో వున్న వారిని ఆదుకోవాలని వరద బాధితులకు అన్నం పెట్టే సామాజిక బాధ్యతగా రైస్ పోర్టర్స్ అసోషియేషన్స్ తీసుకున్న నిర్ణయం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైస్ ఎక్స్ పోర్టర్స్ అసోషియేషన్స్ అధ్యక్షుడు బి.వి.కృష్ణరావు మాట్లాడుతూ జిల్లా నుండి 144మైట్రిక్ టన్నుల బియ్యాన్ని 10కె.జిలు, 25కె.జిలు ప్యాకింగ్ లో పంపిస్తున్నామని, అదే విధంగా 10వేల దుప్పట్లను లుదియనా నుండి కేరళ పంపిస్తున్నట్లు తెలిపారు. జిల్లా నుండి పంపే సామాగ్రి సక్రమంగా వినియోగింకోసం 15మంది వాలంటీర్లను కూడా కేరళ పంపిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రైస్ మిల్లు అసోషియేషన్ అధ్యక్షులు అంబటి రామకృష్ణ రెడ్డి, ఎపిఇడిఎ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ ఆర్.పి.నాయుడు, వైస్ ప్రెసిడెంట్ చిట్టూనూరి శ్రీనివాసు, సెక్రటరీ వినోద్ కుమార్, అగర్వాల్, కాకినాడ ఆర్.డి.ఓ ఎల్.రఘుబాబు, తదితరులు పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)